W W W.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

13-12-2025





03

## కూటమి అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్‌కే పట్టం

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయితీ కి జరిగిన ఎన్నికల లో కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం బలపర్చిన కూటమి అభ్యర్థి గుగులోత్ కిషోర్ నాయక్ సమీప ప్రత్యర్థి ధరవత్ చందు నాయక్ పై 2990 ఓట్ల తో ఘన విజయం సాధించారు. పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో బరిలోకి దిగిన కిషోర్ నాయక్ కు సారపాక ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. కిషోర్ నాయక్ కు 4945 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి చందు నాయక్ కి కేవలం 1955 ఓట్లు మాత్రమే వచ్చాయి. అత్యధిక వార్డులు కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు.



09

## మణుగూరులో ఇసుక రవాణాకు బ్రేక్

మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామం మీదుగా అటవీ భూముల్లోని చెట్లను నరికి సాగిస్తున్న ఇసుక రవాణాకు శుక్రవారం బ్రేక్ పడింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మణుగూరు రాజుపేట గ్రామం మీదుగా అనుమతులు లేకుండా బొగ్గు, ఇసుక రవాణా చేస్తూ రాజుపేట గ్రామాన్ని దుమ్ముధూళితో నింపుతూ... ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తూ ప్రమాదాలతో భయాందోళనకు గురి చేస్తున్నారు.




# సెకండ్ ఫేజ్‌కు రెడీ

రెండవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తెలిపారు. కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు, 1686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించామని అన్నారు. ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని, 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

### రేపే పోలింగ్.. ప్రచారం బంద్

**6** మండలాలు..

**160** గ్రామపంచాయతీలు

**23** సర్పంచ్ లు..

**306** వార్డులు ఏకగ్రీవం

మంత్రుల నియోజకవర్గాల్లో పోల్ వార్





ఎన్నికల నిర్వహణకు 2023 బ్యాలెట్ బాక్సులు, 1831 పోలింగ్ అధికారులు, 2346 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు. రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు, ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజీనామా



**టేకులపల్లి - మహా:** ఇల్లందు నియోజక వర్గం టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్య దల్ సింగ్ పార్టీకి రాజీనామా స్థానిక విలేకరుల సమావేశంలో 40 సంవత్సరాల నుంచి తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ సేవలందించారని ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య కారణాలవల్ల రాజీనామా చేయాల్సి వస్తుందని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో రాజీనామా నేపథ్యంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు

## పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి



**నేలకొండపల్లి, మహా:** జిల్లా లో రెండో విడత లో జరిగే స్థానిక ఎన్నికల కు సంబంధించిన పోలింగ్ ఏర్పాట్లు ను పకడ్బందీగా నిర్వహించాలని ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆదేశించారు. మండలం లోని కొత్తకొత్తూరులో మెటిరియ్ పంపిణీ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు..జిల్లాలో రెండో విడత జరిగే గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం కాగా.... 29 గ్రామ పంచాయతీలలో ఆదివారం పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్పంచ్ అభ్యర్థులు 72 మంది. 300 వార్డుల కు గాను. 24 వార్డులు ఏకగ్రీవం కాగా...276 వారులకు 528 మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక



**ఖమ్మం, మహా:** విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.వరదలు, పరిశ్రమ ప్రమాదాలు, ఇతర ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. వరదలు వచ్చినప్పుడు, పరిశ్రమలలో ప్రమాదాలు జరిగినప్పుడు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరుపై జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

## ప్రజల కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలి



**నేలకొండపల్లి, మహా:** పంచాయతీ ఎన్నికలలో ప్రజల కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలని సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు సూచించారు. మండలం లోని మోటాపురం లో కూటమి అభ్యర్థి రామారావు విజయం కాంక్షిస్తూ శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులకు పూలు చల్లుతూ... కుంకుమ దిద్ది. హారతి తో ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడారు.... గ్రామాభివృద్ధి పట్ల అంకిత భావంతో పని చేసే నాయకుడు ను ఎన్నుకోవాలని సూచించారు. మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కూటమి నాయకులు మందుల లక్ష్మయ్య. శ్యామిలేటి శ్రీనివాసరావు, నామవరపు శివ, తాళ్లపల్లి వెంకన్న, శ్యామిలేటి కృష్ణ. రవికుమార్, రావెళ్ల కృష్ణారావు, మురళీ, ఆశోక్. 'గుగులోత్ వీరు, రామయ్య. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్‌లను అభినందించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, మహా:** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీకి ఎన్నికైన సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్‌లు శుక్రవారం ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వారిని అభినందించారు, గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మంచి సుపరిపాలన అందించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకత్వంలో గ్రామాభివృద్ధి చిన్నచిన్న సమస్యల పరిష్కారంతో మొదలై, పారదర్శక పాలనతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలోని ప్రజా సమస్యలను నిస్వార్థంగా పరిష్కరించేందుకు కొత్త ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, సామా శ్రీనివాసరెడ్డి, ఎస్ గణేష్ రెడ్డి, ఏఎం చారీ, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, బుర్ర సదానందం, నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, మహిళా కమిటీ సభ్యులు ఆముదాల సరస్వతి, వేముల స్వరూప, మంగమ్మ, దేవి, మౌనిక, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## పొత్తు ధర్మంతో సీపీఐని మోసం చేసిన కాంగ్రెస్

### భవిష్యత్తులో కాంగ్రెస్‌ను ఎండగడతామని సీపీఐ హెచ్చరిక




**మణుగూరు, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసపూరిత వైఖరిని సీపీఐ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ నేతలు పలు ఆరోపణలు చేస్తూ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి కమ్యూనిస్టు పార్టీని కనుమరుగ చేయాలనే ధోరణితో అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అవమానాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కలిసి పనిచేయాలని రెండు పార్టీలు కూర్చొని నిర్ణయం తీసుకున్నట్లు సీపీఐ నాయకులు వివరించారు. మణుగూరు మండలంలోని 14 పంచాయతీల్లో సీపీఐకి న్యాయమైన వాటా రావాల్సి ఉండగా, కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు పంచాయతీలకే పరిమితం చేసిందని విమర్శించారు. మిగతా పంచాయతీల్లో సీపీఐ కోరిన వార్డులు ఇవ్వకపోగా, ఇచ్చిన మాటలు చివరి నిమిషంలో మార్చి తమ అభ్యర్థులను బరిలో దింపిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు, సమితి సింగారం ఇన్‌చార్జ్ జంగం మోహన్‌రావు, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, జిల్లా గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయల భిక్షం, మండల కార్యదర్శి గడ్డ వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, వజ్జా వెంకటేశ్వర్లు, అదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సీనియర్ నేత రాజీనామా

**టేకులపల్లి - మహా:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య దల్ సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు ఆయనతోపాటు ఆమె భార్య సుక్కల బోడు మాజీ సర్పంచ్ గంగాభాయి టేకులపల్లి మండల స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు 40 సంవత్సరాలుగా తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీకి సేవలు చేశానని ఈ మధ్యకాలంలో కొందరి ఒంటెద్దు పోకడలకు భరించలేక రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు 1999లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు టేకులపల్లి మండలనికి చెందిన గోనెల్ల నారాయణ ప్రచారంతో రాజకీయాల్లో వచ్చినట్టు ఆయన తెలిపారు పార్టీలో మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి వైఎస్ రాజశేఖర్ రెడ్డి శిష్యులుగా ఉంటూ పార్టీకి ఎన్నో సేవలు చేశానని ఈ పరిణామం తనకు ఎంతో బాధాకరమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట తమ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# భూ వివాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



ఖమ్మం, మహా: భూ వివాదాలు, భూ చట్టాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా, ఐ.పి.ఎస్. ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతి భద్రతల నిర్వహణపై ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రభుత్వ ప్రజా సేవలు, భూ సమస్యల పరిష్కార విధానాలు, కోర్టు వ్యవహారాలు, పోలీసు శాఖతో సమన్వయం, భూభారతి రెవెన్యూ చట్టాల అమలు వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు. అవగాహన కార్యక్రమం అనంతరం "ప్రశ్నలు – సమాధానాలు" సెషన్ నిర్వహించగా, శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారులు పాలనా పారదర్శకత, బాధ్యత, క్షేత్రస్థాయి సవాళ్లు, భూసంబంధిత పరిపాలనా మార్పులు, కోర్టు కేసులు తగ్గింపు వంటి అంశాలపై ప్రశ్నలు అడగగా, కలెక్టర్ వాటికి సమాధానాలు ఇస్తూ సమస్యలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాడర్ లో పని చేయడానికి ఎంపికైన ఐపీఎస్ అధికారులకు కలెక్టర్ ముందుగా అభినందనలు తెలిపారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస పరిజ్ఞానం, అవగాహన పోలీసు అధికారులకు ఉండటం వల్ల శాంతిభద్రతల నిర్వహణలో చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.

## ఎన్నికల విధుల్లో విషాదం

**విధి నిర్వహణలో అంగన్వాడీ టీచర్ వనపట్ల విజయకుమారి మృతి**

సింగరేణి,మహా: సింగరేణి మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్ వనపట్ల విజయకుమారి (51) ఎన్నికల విధుల్లో పాల్గొని, విధి నిర్వహణలోనే ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా అధికారులు కేటాయించిన విధులను నిర్వర్తిస్తుండగా ఆమె మరణించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. అధికారుల ఆదేశాల మేరకు విజయకుమారికి కొనిజర్ల మండలంలో ఎన్నికల విధులు కేటాయించారు. శుక్రవారం ఆమె తన విధులను నిర్వర్తిస్తుండగా ఒక్కసారిగా అస్వస్థతకు గురై స్పృహ తప్పి పడిపోయారు. ఇది గమనించిన వెంటనే తోటి సిబ్బంది, స్థానికులు ఆమెను హుటాహుటిన చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఆమె ఆసుపత్రిలోనే తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వ పిలుపు మేరకు విధులకు హాజరై, డ్యూటీలో ఉండగానే విజయకుమారి మరణించడంతో ఆమె కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ వార్త తెలిసిన వెంటనే తోటి అంగన్వాడీ టీచర్లు, స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. విధి నిర్వహణలో మరణించిన ఆమె కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని, బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.

## ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక సెల్ టవర్ ఎక్కిన అభ్యర్థి

ఖమ్మం, మహా: జిల్లాలోని హర్యా తండాలో పంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరం నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల్లో ఓటమి పాలైన ఓ స్వతంత్ర అభ్యర్థి, ఫలితాలను నిరసిస్తూ ఏకంగా సెల్ టవర్ ఎక్కడంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో హర్యా తండా నుంచి మాలోతు రంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే ఫలితాలు వెలువడిన తర్వాత ఆయన ఓటమి చవిచూశారు. ఈ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన రంగా, తీవ్ర ఆవేదనకు గురై నిరసన తెలిపేందుకు గ్రామంలోని ఓ ఎత్తైన సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేశారు. టవర్ పైనుంచి మాలోతు రంగా గట్టిగా అరుస్తూ తన ఆవేదనను వెల్లగక్కారు. ఎన్నికల్లో గెలుపు కోసం తాను భారీగా ఖర్చు చేశానని, ప్రజలు తనవైపే ఉన్నారని వాపోయారు. అయితే, తన ప్రత్యర్థి పార్టీ వర్గీయులు రిగ్గింగ్‌కు పాల్పడి అక్రమంగా విజయం సాధించారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరగలేదని, తనకు న్యాయం జరిగే వరకూ కిందకు దిగేది లేదని ఆయన భీష్మించుకుని కూర్చున్నారు.

## ప్రజా పాలనకు నిదర్శనమే పంచాయతీ ఫలితాలు

ఖమ్మం, మహా: రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచుల సత్కార సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తాము ప్రత్యేకంగా ఓట్లు వేయమని అడగకపోయినా, ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన చూసి ప్రజలే స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజానీకానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా నిలబడి పార్టీ విజయానికి కృషి చేశాయని, వారి కష్టమే ఈ ఫలితమని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్రే అత్యంత క్రియాశీలకమని గుర్తుచేశారు. రాజకీయాల్లో ఉన్నవారికి ఓపిక, సహనం చాలా అవసరమని హితవు పలికారు. గ్రామాల్లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా, పక్షపాతం చూపకుండా ప్రజలందరూ మెచ్చుకునేలా సర్పంచులు తమ పనితీరును కనబరచాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే బాధ్యత తనదేనని మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించిన పార్టీ ఇన్-ఛార్జ్‌లకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి అభ్యర్థి కిషోర్ శివరాంకే పట్టం





బూర్గంపహాడ్ మహా: బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయితీ కి జరిగిన ఎన్నికల లో కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం బలపర్చిన కూటమి అభ్యర్థి గుగులోత్ కిషోర్ నాయక్ సమీప ప్రత్యర్థి ధరవత్ చందు నాయక్ పై 2990 ఓట్ల తో ఘన విజయం సాధించారు. పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో బరిలోకి దిగిన కిషోర్ నాయక్ కు సారపాక ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. కిషోర్ నాయక్ కు 4945 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి చందు నాయక్ కి కేవలం 1955 ఓట్లు మాత్రమే వచ్చాయి. అత్యధిక వార్డులు కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ కు మద్దతుగా గత కొన్ని రోజులుగా కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ,సిపిఎం,ఐటిసి ఐఎన్టియుసి , టీఎన్టియుసి, ఇండిపెండెంట్ నాయకులు కార్యకర్త లు గ్రామంలో విస్తృతంగా వాడ వాడలా తిరిగి , గతం లో సర్పంచ్ గా పనిచేసిన వారి కుంభకోణాలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలు గురించి విశ్లేషించి కిషోర్ నాయక్ విజయానికి బాటలు వేశారు. సారపాక సమగ్ర అభివృద్ధికి, మానిఫెస్టో అమలు కు కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కి చెందిన కన్నేదారి రమేష్ ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతానికి సమష్టి కృషి అవసరం



ఖమ్మం, మహా: ఈనెల 20, 21 తేదీలలో బల్లేపల్లిలోని ఎస్.ఎఫ్.ఎస్ ఉన్నత పాఠశాల వేదికగా జరగనున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్), ఇన్స్పైర్ ప్రదర్శనను విజయవంతం చేయడానికి విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) శ్రీమతి చైతన్య జైని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వహణపై బుధవారం స్థానిక విజ్ఞాన కేంద్రం (సైన్స్ మ్యూజియం)లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి ఈ వైజ్ఞానిక ప్రదర్శనను దిగ్విజయం చేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా నిర్వహణ బృంద బాధ్యులు (కన్వీనర్లు), సభ్యులు తమకు కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తిస్తూ, ఇది తమ సొంత కార్యక్రమంగా భావించి పనిచేయాలన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడమే ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశమని ఆమె గుర్తుచేశారు. ఈ సమావేశంలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన సమన్వయకర్త రామకృష్ణ, జిల్లా విద్యా పర్యవేక్షక అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంవో ప్రవీణ్ కుమార్, జీసీడీవో రూబి, డీసీబీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైజ్ఞానిక ప్రదర్శన కార్యనిర్వాహక సభ్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే మండల విద్యాశాఖ అధికారులు శైలజా లక్ష్మి, శ్రీనివాసరావు, రాములు, వెంకటేశ్వర్లు, వీరస్వామి, మురళీ మనోహర్ రావులతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు హాజరయ్యారు.




## ముక్కోటి ఏకాదశి గోడపత్రికలు ఆవిష్కరించిన భద్రాద్రి కలెక్టర్ జితేష్

**భద్రాద్రి కొత్తగూడెం,మహా:** ఈనెల 29 మరియు 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో ఈనెలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియడానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని అన్నారు.అలాగే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి మరియు ఏర్పాట్లపై సోమవారం నాడు15 తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోడివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు అర్చక స్వాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం

- సేఫ్ నిధులతో సింగరేణి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం
- పేదలు కార్మిక కుటుంబాల సొంతింటి కల నెరవేరుస్తాం
- ప్రజల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- చుంచుపల్లి మండలంలో విస్తృత ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సింగరేణి కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న మాజీ కార్మికులకు అండగా ఉంటామని సంస్థ క్వార్టర్లలో సింగరేణి స్థలాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న మాజీ కార్మిక కుటుంబాలకు, కాంట్రాక్టు కార్మికులకు సంస్థపై పరోక్షంగా ఆధారపడ్డ పేద కుటుంబాల ఇండ్లు ఇండ్ల స్థలాలపై హక్కులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కార్మికప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాలైన గౌతంపూర్, రుద్రంపూర్, ఫోర్ ఇంక్లైన్, ప్రశాంతి నగర్, రామాంజనేయ కాలనీ, బాబు క్యాంపు, ఎన్ కె నగర్, నందా తండా, చుంచుపల్లి పంచాయతీల పరిధిలో కూనంనేని విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ మాజీ కార్మికులు పేదలు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు నివసిస్తున్న పాత క్వార్టర్లు సింగరేణి స్థలాల నుంచి వెళ్లగొట్టె సింగరేణి చర్యలకు స్వస్తి చెప్పి స్వేచ్ఛగా నివసించే వెసులుబాటు కల్పించామన్నారు. సింగరేణి సేఫ్ నిధులతో ప్రభావిత గ్రామాల అభివృద్ధి కార్మికవాడల్లో మౌలికవసతుల కల్పనకు కృషి జరిగిందన్నారు. కార్మికులు పేదలు మాజీ కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. అనునిత్యం ప్రజల వెన్నంటి ఉండి వారి కష్టాలు సమస్యలపై స్పందించి తీర్చేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులేనని 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో డబ్బు మూటలతో వచ్చే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రచార కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, జి.వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున రావు, పొలమూరి శ్రీనివాస్, యాండ్ర మహేష్, శ్రీనివాస్, రాంచందర్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికారుల పనితీరు భేష్







**పినపాక, మహా:** మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా జరిగేందుకు ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను అత్యంత కర్తవ్యనిష్ఠతో నిర్వర్తించారు. జిల్లా ఎన్నికల సహాయ అధికారి, ఎంపిడీవో పోటు సంకీర్త్, తహసిల్దార్ గోపాలకృష్ణ, సీఐ వెంకటేశ్వరరావు, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్ లు పోలింగ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ఓటర్ల సౌకర్యాల ఏర్పాట్లు సహా ప్రతి అంశాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించిన అధికారులు ఎలాంటి అంతరాయం లేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే స్పందిస్తూ తక్షణమే పరిష్కారాలు చూపిస్తూ. మొత్తం ప్రక్రియను నిష్పాక్షికంగా నిర్వహించారు. సమయపాలన, పారదర్శకత, టీం వర్క్‌తో ఎన్నికలను నిర్వహించిన అధికారులు. ప్రజలు ఉన్నతాధికారుల నుంచి ప్రసంశలు అందుకున్నారు.

# అధికారుల నిర్లక్ష్యమే బాలుడి ప్రాణం తీసింది

**ఖమ్మం, మహా:** ఖమ్మం గిరిజన సంక్షేమ వసతి గృహంలో అభం శుభం తెలియని పదేళ్ల బాలుడు దేవత్ జోసెఫ్ మృతి చెందిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ స్పందించిన తీరు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తోంది. బాలుడి మరణం ముమ్మాటికీ వసతి గృహ అధికారుల నిర్లక్ష్యమేనని తేల్చిచెప్పిన కమిషన్, విచారణలో భాగంగా బాధిత కుటుంబ దయనీయ స్థితిని చూసి చలించిపోయింది. ఈ మేరకు ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేస్తూ, ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని స్పష్టం చేసింది. మానవతా దృక్పథంతో వెలువరించిన ఈ తీర్పు, బాధితులకు ఊరటనివ్వడమే కాకుండా అధికారుల బాధ్యతారాహిత్యంపై గట్టి హెచ్చరికలా నిలిచింది. ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో జరిగిన దేవత్ జోసెఫ్ అనే పదేళ్ల విద్యార్థి మృతి కేసులో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కీలకమైన తీర్పును వెలువరించింది. 2025 డిసెంబర్ 5వ తేదీన కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు సవివరమైన ఆదేశాలను జారీ చేసింది. విచారణలో భాగంగా సేకరించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన మీదట, బాలుడి మరణానికి పూర్తిగా హాస్టల్ అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యమే కారణమని కమిషన్ నిర్ధారించింది. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ఒక బాలుడు అధికారుల అశ్రద్ధ కారణంగా ప్రాణాలు కోల్పోవడం పట్ల కమిషన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. కేవలం అధికారుల తప్పిదాన్ని ఎత్తిచూపడమే కాకుండా, బాధిత కుటుంబం ప్రస్తుతం అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులను కమిషన్ తన ఉత్తర్వుల్లో ప్రత్యేకంగా ప్రస్తావించింది. మరణించిన జోసెఫ్ తల్లి పుట్టుకతోనే చెవిటి, మూగతనంతో బాధపడుతున్నారు. ఆమెకు స్థిరమైన ఆదాయం లేకపోవడమే కాకుండా, తన కుమార్తెతో పాటు వృద్ధురాలైన అత్తను పోషించాల్సిన బాధ్యత కూడా ఆమెపైనే ఉంది. ఇంటికి ఆసరాగా ఉంటాడనుకున్న కొడుకు ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవ్వడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఈ పరిస్థితులను మానవతా దృక్పథంతో పరిశీలించిన జస్టిస్ షమీమ్ అక్తర్, ఆ కుటుంబానికి న్యాయం జరగాలంటే కేవలం సానుభూతి సరిపోదని, ప్రభుత్వ పరంగా గట్టి భరోసా ఉండాలని అభిప్రాయపడ్డారు. బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమనంగా రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎక్స్‌గ్రేషియాగా అందించాలని కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, కుటుంబం గౌరవప్రదంగా జీవించడానికి, వారి మౌలిక హక్కులను కాపాడడానికి వీలుగా ఆ కుటుంబంలో అర్హులైన ఒకరికి 'లాస్ట్ గ్రేడ్ సర్వీస్' కేటగిరీలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని స్పష్టం చేసింది. ఒక నిరుపేద, వికలాంగ మహిళ తన కుటుంబాన్ని పోషించుకునేందుకు ఈ ఉద్యోగం ఎంతగానో ఉపయోగపడుతుందని కమిషన్ పేర్కొంది.

# పని ప్రదేశాల్లో రక్షణ సూత్రాలు పాటించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** పని ప్రదేశాలలో విధులు నిర్వహించే సింగరేణి ఉద్యోగస్తులు రక్షణ సూత్రాలు పాటించాలని
సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ జిఎం(ఈ అండ్ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం, జిఎం(ఈఅండ్ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదరరావులు సూచించారు.
సింగరేణి కార్పొరేట్ పరిధిలోని మెయిన్ వర్క్ షాప్ నందు 56వ రక్షణ పక్షోత్సవాల కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ వ్యాప్తంగా ప్రతి ఏడాది రక్షణ వారోత్సవాలను జరుపుకుంటున్నామని దీనిలో భాగంగానే ఈ ఏడాది కూడా రక్షణ పక్షోత్సవాలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. పని ప్రదేశాలలో వ్యక్తిగత రక్షణ చర్యలను పాటిస్తూ మన తోటి ఉద్యోగులు కూడా రక్షణ చర్యలను పాటించేలా చూడాలని తెలిపారు. పని ప్రదేశాలలోనే కాకుండా నిత్య జీవితంలో కూడా భద్రతా చర్యలు పాటించాలని సూచించారు. డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ లను దరించి ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతలను సాదిస్తూ కంపనీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు. మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు రహదారి భద్రత పని



ప్రదేశాలలో తీసుకొనవలసిన రక్షణ చర్యలపై నాటకాన్ని ప్రదర్శించారు. ప్రతీ ఒక్క ఉద్యోగికి సిపిఆర్ (కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్)పై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈ భద్రతా పక్షోత్సవాలలో సిపిఆర్(కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) ఎలా చేయాలని వివరించారు. అనంతరం రక్షణ తనిఖీ బృందం మెయిన్ వర్క్ షాప్ లోని పని ప్రదేశాలలో తీసుకునే రక్షణ చర్యలు, కార్పొరేట్ పరిధిలోని సబ్ స్టేషన్ కాలనీలలోని ఎలెక్ట్రిక్ లైటింగ్ లను ప్రత్యక్షముగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం(ఈ అండ్ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం, డిజిఎం(ఈఅండ్ఎం) మెయిన్ వర్క్ షాప్ ఎం.రాజశేఖర్, తనిఖీ బృందం ఎస్ఈ(ఈ అండ్ఎం) 132 కేవి సబ్ స్టేషన్ కే.వేలాద్రి, ఎస్ఈ(ఈఅండ్ఎం) సిహెచ్పి ఇల్లందు జి.దామోదర్, పివికే-5 ఇంక్లయిన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ పరశురాం, ఫోర్మెన్ కే.సుధాకర్, ఫోర్మెన్ ఆర్ఆర్టి జి.నాగ సాయి సందీప్, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఎస్ఈ ఏవి రావు, డివైఎస్ఈ నరేష్ బాబు, జేటిఓ కే.మదన్ గోపాల్, ఇతర ఇంజనీర్లు, యూనియన్ నాయకులు మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు అప్రెంటిస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ కూరగాయల మార్కెట్ షాపుల 'డ్రా' వాయిదా

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో కూరగాయల విక్రయాల కోసం కేటాయించాల్సిన షాపుల ఎంపిక ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా పడింది. ఈ మేరకు ఖమ్మం నగర పాలక సంస్థ అధికారులు శు క్రవారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో కూరగాయలు విక్రయించుకునేందుకు ఆసక్తి ఉన్న వ్యాపారులు ఇప్పటికే మున్సిపల్ కార్యాలయంలో డిపాజిట్ చెల్లించారు. వీరికి షాపులను కేటాయించేందుకు గాను డిసెంబర్ 12వ తేదీ శు క్రవారం ఉదయం 11 గంటలకు లెనిన్ నగర్లోని 'భక్త రామదాసు కళాక్షేత్రం'లో డ్రా నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేకపోతున్నట్లు అధికారులు తమ ప్రకటనలో స్పష్టం చేశారు.?ఈ ప్రక్రియకు సంబంధించిన తదుపరి తేదీని త్వరలోనే ఖరారు చేస్తామని, కొత్త తేదీ నిర్ణయించిన వెంటనే వ్యాపారులకు పూర్తి సమాచారం తెలియజేస్తామని నగర పాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. అప్పటి వరకు వ్యాపారులు ఈ మార్పును గమనించాలని వారు కోరారు.

## సారపాక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా రమేష్

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన సారపాక ఉప సర్పంచ్ గా కన్నె దారి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో కూటమి నాయకులు కూటమి తరుపున గెలిచిన వార్డు మెంబర్లు అందరు కలిసి ఏకగ్రీవంగా కన్నెదారి రమేష్ ని మేజర్ గ్రామపంచాయతీ అయినా సారపాక గ్రామపంచాయతీకి ఉప సర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికలో కీలకపాత్ర పోషించిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు సారపాక ఉప సర్పంచ్ గా ఎన్నికైన కన్నదారి రమేష్ మంచి స్నేహశీలి మృదుస్వభావి అందరూ నావాలనుకునే మంచి మనసున్న మనిషి ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే సహాయం చేసి ఆదుకునే మనస్తత్వం గల మంచి మనిషి.. వార్డు మెంబర్ ఎన్నికల్లో కన్నె దారి రమేష్ ని ఆ(16) వార్డ్ లో ఉన్న ఇతర పార్టీ వాళ్లు కూడా ఆయన మంచితనాన్ని చూసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యటం జరిగింది.



## భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నుండి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక రైళ్లు నడపండి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భద్రాచలం నుండి పుణ్యక్షేత్రాలైన తిరుపతి, షిరిడికి ప్రత్యేక రైలును నడిపించాలని శుక్రవారం కొత్తగూడెంకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాత్సవను సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్.యుసిసి మెంబర్ శ్రీనివాస్ రెడ్డితోపాటు తదితరులు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం టు కొవ్వూరు రైల్వే లైన్ పూర్తి చేసి కొత్తగూడెంలో రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు గత మూడు సంవత్సరాలుగా నత్త నడక నడుస్తున్నాయని తక్షణమే పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు భక్తుల కోరిక మేరకు భద్రాచలం నుండి కలియుగ దైవమైన తిరుపతి పుణ్యక్షేత్రానికి షిరిడీకి ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తామని గతంలో రైల్వే అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వెంటనే ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని చెప్పారు. గతంలో కరోనా నేపథ్యంలో రద్దు చేసిన బెల్గావి ఎక్స్ప్రెస్ ను, డోర్నకల్ కాజీపేట ప్యాసింజర్ రైళ్లను తక్షణం పునరుద్ధరించి ఈప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఇటు కొవ్వూరు రైల్వే లైన్ ను అటు భద్రాచలం నుండి చత్తీస్గడ్ మీదుగా ఒరిస్సా లోని కిరణ్ డోల్ వరకు రైల్వే లైన్లు పూర్తిచేసి కొత్తగూడెం సెంటర్ గారైల్వే జంక్షన్ ఏర్పాటు చేసి కొత్తగూడెం ప్రాంత అభివృద్ధికి సహకరించాలని చెప్పారు. డోర్నకల్ నుండి కొత్తగూడెం వరకు జరుగుతున్న డబుల్ రైల్వే లైన్ పనులను తక్షణమే పూర్తి చేపించాలని కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ నుండి న్యూ గొల్లగూడెం వరకు రోడ్డు విస్తరణ కోసం కావలసిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి విజ్ఞప్తి మేరకు ఇండియన్ రైల్వే అధికారులు సమ్మతించడం జరిగిందని దీనికి బదులుగా ఖమ్మంలో ప్రభుత్వ స్థలాన్ని రైల్వే స్టేషన్ విస్తరణ పనులకు కేటాయించడం జరిగిందని కాబట్టి న్యూ గొల్లగూడెం రోడ్డు విస్తరణ పనులకు క్లియరెన్స్ వెంటనే ఇప్పించి కొత్తగూడెం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# అధిక సంఖ్యలో ఓట్లు వేసి ఆశీర్వదించండి

### విశ్వనాథపల్లి పంచాయతీని అభివృద్ధి చేస్తా

### బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి హలవత్ తారాఉష

**కారేపల్లి, మహా:** తాను బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన విశ్వనాథపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశానని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హలవత్ తారా ఉష అన్నారు. శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచా యతీలో బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తారా ఉష తన అనుచరులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తారా ఉష మాట్లాడుతూ గతంలో విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధిలో విశ్వనాథపల్లి వెనకబాటుకు గురైందని ఈ పంచాయతీ ఎన్నికలలో తాను విజయం సాధించగానే గ్రామపంచాయతీకి వచ్చే అభివృద్ధి నిధులతో గ్రామంలో సిసి రోడ్లు మురుగు కాలువల నిర్మాణంతోపాటు ఎన్నో పనులు చేపట్టి పూర్తి చేస్తానన్నారు. తాను గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో తన భర్తతో పాటు తాను ఉండి నిస్వార్థంగా సేవలు అందించి పని చేస్తానన్నారు. గ్రామ ప్రజలందరి సహకారంతో తాను పోటీలో ఉన్నానని పార్టీలకతీతంగా తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గత గ్రామపంచాయతీ ఎన్నికలలో సైతం నేను విశ్వనాథపల్లి గ్రామ సర్పంచిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో పరాజయం పాలయ్యానని ఈసారైనా తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను తారా ఉష అభ్యర్థించారు.



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## మున్సిపల్ కమిషనర్ అభిలాష అగ్యస్త



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న పలు నిర్మాణ పనులను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నగరంలోని 27వ డివిజన్‌లో నిర్మిస్తున్న 'పెట్ పార్క్' పనులను, అలాగే 36వ డివిజన్‌లో నిర్మాణ దశలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని, నిర్మాణానికి వాడుతున్న మెటీరియల్స్ నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతూ.. పనుల అమలులో నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎక్కడా నాణ్యత లోపించకుండా ప్రతి దశలోనూ జాగ్రత్తలు పాటించాలన్నారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తిచేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, తద్వారా ఈ సౌకర్యాలను ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ స్పష్టం చేశారు.

## గ్రామాభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేయండి



**తల్లాడ. మహా:** తల్లాడ మండలం మల్లవరం గ్రామపంచాయతీ లో గంగిదేవిపాడు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కటికి కిరణ్ కుమార్. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను మల్లవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కటికి కిరణ్ కుమార్ ప్రజలకు వివరిస్తూ ఈనెల 17వ తారీఖున జరిగే మూడో విడత ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులకు చెప్పడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో మల్లవరం, గంగిదేవి పాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పాల్గొనడం జరిగింది.

## జోరుగా ప్రచారం



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం మొక్కంపాడు గ్రామపంచాయతీ భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వినోద్ కుమార్ తన గెలుపు కోసం గ్రామంలో జోరుగా ప్రచారం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బానోతు జ్యోతి మాలోతు మాంజా మాలోతు కోటి పాల్గొని గ్రామ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపుతానని ప్రజలతో వాగ్దానం చేశారు.



## అదనపు చార్జీల పేరిట కార్మికులపై భారం

**మణుగూరు, మహా:** కార్పొరేట్ ఆసుపత్రుల్లో అదనపు చార్జీల పేరుతో సింగరేణి కార్మికులను దోచుకోవడం దారుణమని ఏరియా టీబీజీకెయస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులతో యాజమాన్యం ఒప్పందాలు కుదుర్చుకున్నప్పటికీ, వాటిని వక్రీకరించి ఆసుపత్రులు అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయన్నారు. రిఫరల్ సిస్టమ్ ప్రకారం నిమ్స్ టారిఫ్ ఆధారంగా మాత్రమే బిల్లులు వసూలు చేయాలనే నిబంధన ఉండగా, ఆసుపత్రులు ఇచ్చే ప్రత్యేక సేవలు అనే పేరుతో ఏ సౌకర్యం ఇవ్వకుండానే కార్మికుల జీతాల నుంచి అదనపు కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. చికిత్స సమయంలో గది మార్పులు, స్పెషలైజ్డ్ సేవలు, అత్యవసర చికిత్స వంటి అంశాలపై కార్మికునికి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం, అంగీకారం తీసుకోకపోవడం తీరని అన్యాయమని ఆయన అన్నారు. డిశ్చార్జ్ అయిన తర్వాత ఐదు, ఆరు నెలలకు అదనపు చికిత్స సేవల పేరుతో రికవరీ పెట్టడం వల్ల కార్మిక కుటుంబాలు భారీ నష్టాలు చవిచూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై యాజమాన్యం జోక్యం చేసుకుని కార్మికులకు అండగా నిలవాలని, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని, అదనపు చార్జీల బాధ్యతను ఆసుపత్రులపైనే పెట్టే విధంగా మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్‌కుమార్, మునిగేల నగేశ్వరరావు, సుద్దాల సంపత్, కమటం పరమేష్, పికే నాగరాజు, ముకేశ్‌కుమార్, జంగం రాజ్‌కుమార్, చిరుత వెంకటేశ్వర్లు, గుగులోత్ రమేష్ నాయక్, పద్దం శ్రీనివాస్, దీశెట్టి రమేష్, మురళీ, మస్తాన్, సర్వే నరేష్, ఇమ్రాన్, ధారావత్ కృష్ణ, కటారి ప్రసాద్, వినయ్‌కుమార్, సురేశ్, కళ్యాణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలానికి చేరిన బ్యాలెట్ బాక్స్‌లు



**కారేపల్లి, మహా:** గ్రామపంచాయతీ మూడో విడుత ఎన్నికలు ఈనెల 17 నిర్వహించటానికి అధికారులు సన్నహాలు చేస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం సింగరేణి మండలానికి బ్యాలట్ బాక్స్‌లు వచ్చాయి. వాటిని ఎన్నికల సామాగ్రి పంపిణి, స్వాధీన కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిల్వచేశారు. ప్రత్యేక వాహనంలో జిల్లా అధికారుల పర్యవేక్షణలో వచ్చిన 370 బ్యాలట్ బాక్స్‌లు మండల కేంద్రానికి చేరుకున్నాయి. బ్యాలెట్ బాక్స్‌లను ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ దగ్గరుండి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఈనెల 17వ తేదీన జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎన్నికల కోడ్ అమలులో ఉంది... గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు నిర్వహించవద్దు



**పినపాక,మహా:** గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఈ బయ్యారం ఎస్సై సురేష్ తెలిపారు. ఆయన పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ల గల పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు, సంబరాలు పూర్తిస్థాయిలో ఎన్నికల కోడ్ అయ్యేవరకు నిర్వహించవద్దని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చట్టరీత్యా కేసులు తప్పవని హెచ్చరించారు.

## చింతకాని గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు

### సర్పంచ్ కిలారు మనోహర్ బాబు



**చింతకాని,మహా:** చింతకాని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు నూతన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.గెలుపు-ఓటములు రాజకీయాల్లో గెలుపు ఓటములు రాజమే కాని గ్రామాభివృద్ధి మాత్రం అందరి కల, అందరి బాధ్యత.రాజకీయాలు ఎన్నికలవరకే ఇప్పుడు మనందరం కలిసి చింతకానిని మరింత ముందుకు సమయం వచ్చిందని పార్టీలు వేరైన గ్రామ శ్రేయస్సు ఒక్కటే.పంతాలు పక్కనపెట్టి, ఎవరి మీద ఏమీ మనసులో పెట్టకుండా, ప్రజల మధ్యే ఉండి పని పని చేస్తానని ఉన్న కర్తవ్యం , గ్రామాభివృద్ధి ప్రజా సేవ, యువత,మహిళలు,వృద్ధుల శ్రేయస్సు కోసం గ్రామ ప్రజలంతా ఒక్కటైతే, అభివృద్ధి తప్పక సాధ్యం అవుతుందని నూతన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



కారేపల్లి, మహా : సింగరేణి మండలంలోని కారేపల్లి క్రాస్ రోడ్, చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ లు జీ.ప్రీతి, డీ.రాజేశ్వరిలు తెలిపారు. సబ్ స్టేషన్ల మరమ్మతుల దృష్ట్యా కారేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ను నిలిపుదల జరుగుతుందన్నారు. చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

FOLLOW: @ANNTELUGU
13-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## చికిత్స పొందుతూ అంగన్‌వాడీ టీచర్ మృతి






కారేపల్లి, మహా : ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ అస్వస్తకు గురైన అంగన్‌వాడీ టీచర్ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం కు చెందిన అంగన్‌వాడీ టీచర్ వనపట్ల విజయకుమారి(51) అస్వస్తతకు గురు కావటంతో ఆసుపత్రి కి తరిలించి చికిత్స ఇప్పిస్తున్నారు. పరిస్థితి విషమించటంతో ఆమె శుక్రవారం మృతి చెందింది. కుటుంబసభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. బాజుమల్లాయిగూడెం అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్న వనపట్ల విజయకుమారి మొదటి విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న కొనిజర్ల మండలంలో ఈనెల 10 తేదిన ఎన్నికల విధులకు హాజరైంది. విధులు నిర్వహిస్తుండగా అస్వస్తతకు గురికావటంతో అమెను ఖమ్మం ఆసుపత్రికి తరలిం చారు. చికిత్స పొందుతున్న విజయకుమారి పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందింది.

**పంచాయతీ ఆఫీస్ ఎదుట అందోళన**

అంగన్‌వాడీ టీచర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బాజుమల్లాయిగూడెం పంచాయతీ ఆఫీస్ ఎదుట శవాన్ని ఉంచి అందోళనకు దిగారు. కుటుంబానికి అన్నిరకాల అదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతదేహాన్ని అంగన్‌వాడి వర్కర్‌యూనియన్(ఏఐటీయూసీ) నాయకురాలు సీతామహాలక్ష్మి, ఉంగరాల సుధాకర్, భాగం వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకట్, ధన్‌రాజ్ లు సందర్శించి నివాళ్లు ఆర్పించారు.

## ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం సులానగర్ లో పలు పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పి చంద్రభాను మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎలక్షన్స్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందు జాగ్రత్తలు వహించాలని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఎలక్షన్ 48 గంటల ముందు ప్రచారం ముగించాలని, బెల్ట్ షాపులు కొనసాగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల నియామవాళికి కట్టుబడి ఉండాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. సమస్య ఆత్మక అంశాలపై పోలీసు నిగా ఉంచారని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ సత్యనారాయణ, ఎస్ఐ ఆలకుంట రాజేందర్ పోలీస్ సిబ్బంది పలు పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రార్థన



**తల్లాడ, మహా:** తల్లాడ మండలం రామచంద్రాపురం, కొత్త వెంకటగిరి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారానికి లోజక్కంపూడి కిషోర్ మాట్లాడుతూ కొత్తవెంకటగిరి గ్రామపంచాయతీలో రామచంద్రపురం గ్రామంలో ఇంటింటి ప్రారంభించారు

రామచంద్రపురం గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థి అయిన తోట రామారావు పోటీ చేస్తున్న ఉన్నారు కొత్త వెంకటగిరి రామచంద్రపురం ప్రజలందరూ మీ యొక్క ప్రేమ ఆప్యాయత నామీద ఉంచి నన్ను అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని ప్రార్థన గ్రామానికి సేవ చేసుకునే భాగ్యం నాకు కల్పించిన అందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను 17 తారీకు జరగబోయే ఎన్నికల్లో మీ యొక్క అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకి వేసి నన్ను గెలిపించాలని కొత్త వెంకటగిరి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పోటీ చేస్తున్న దీవె ల వెంకటేశ్వరరావు గుర్తు ఉంగరం గుర్తుకి ఓట్లేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను మహిళలని యువకులను కాంగ్రెస్ పార్టీకార్యకర్తలని ఓట్లు అడుగుతూ ప్రచారం ప్రారంభించారు

# ఖమ్మం వెజ్ మార్కెట్ డ్రా వాయిదా



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపార ప్రాంగణంలో కూరగాయల దుకాణాల కేటాయింపు ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా పడింది. మున్సిపల్ కార్యాలయంలో డిపాజిట్ చెల్లించిన అభ్యర్థులకు శుక్రవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించాల్సిన 'డ్రా' కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మార్కెట్ ప్రాంతంలోని కొంతమంది వ్యాపారులు రెండు వర్గాలుగా విడిపోయి డ్రా నిర్వహణకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని గ్రహించిన అధికారులు అప్రమత్తమయ్యారు. అదే సమయంలో, ప్రస్తుతం పోలీస్ యంత్రాంగం మొత్తం పంచాయతీ ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉంది. ఈ నేపథ్యంలో డ్రా నిర్వహణకు అవసరమైన పోలీస్ బందోబస్తును సమకూర్చలేమని పోలీస్ శాఖ చేతులెత్తేయడంతో, శాంతి భద్రతల దృష్ట్యా కార్యక్రమాన్ని వాయిదా వేయక తప్పలేదని అధికారులు తెలిపారు. కేవలం వాయిదాతో సరిపెట్టకుండా, డ్రాను అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారిపై మున్సిపల్ యంత్రాంగం కొరడా ఝుళిపించింది. స్వప్రయోజనాల కోసం అమాయక వీధి వ్యాపారులను రెచ్చగొట్టి, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించిన వ్యక్తులపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కమిషనర్ తెలిపారు. సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. భవిష్య త్తులో ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితు ల్లోనూ ఉపేక్షించేది లేదని కమిషనర్ గట్టిగా హెచ్చరించారు. ప్రజల భద్రత, పారదర్శకతను దృష్టిలో ఉంచుకుని డ్రా కార్యక్రమాన్ని ఈనెల 19వ తేదీకి వాయిదా వేశారు. ఆ రోజున అత్యంత కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు మధ్య డ్రా నిర్వహించబడుతుందని అధికారులు స్పష్టం చేశారు. మిగిలిన నిబంధనలన్నీ యథా తథంగా కొనసాగుతాయని పేర్కొన్నారు.



## సీతంపేట సర్పంచ్, ఉప సర్పంచ్‌లను అభినందించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక,మహా:** పినపాక మండలం సీతంపేట పంచాయతీ సర్పంచ్ గా రెండవసారి ఎన్నికైన పోతినేని శివ శంకర్, ఉపసర్పంచ్ గా ఎన్నికైన ఆరే స్రవంతి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామస్తుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ విజయానికి కారణమైన బండారి సాంబశివరావు,ఆరె నవీన్ కుమార్, కొండేరు సంపత్ తోపాటు స్థానిక నాయకులను, బీసీ నాయకులను ఎమ్మెల్యే అభినందించారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా





**తల్లాడ, మహా:** తల్లాడ మండలం ముద్దునూరు గ్రామపంచాయతీ లో సర్పంచ్ అభ్యర్థి నల్లమోతు పద్మావతి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ముద్దునూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పద్మావతి ప్రజలకు వివరిస్తూ ఈనెల 17వ తారీఖున జరిగే మూడో విడత ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులకు చెప్పడం జరిగింది. ఒకటో వార్డు రంగపురి వేణుగోపాలకృష్ణ, రెండో వార్డు వనిగిళ్ళ వెంకటేశ్వరరావు మూడో వార్డు ఇనపనూరి సీతారాములు నాలుగో వార్డు బూరుగు ఝాన్సీ 5 భూతం కృష్ణార్జునరావ్ ,6ఇనుపలూరి నాగేశ్వరరావు ఏడవ వార్డు ఇసనపల్లి రాధా 7వ వార్డు ,,8 బూతు వరలక్ష్మి, 9 రత్న కిషోర్, 10 యలమల రాధ, యువకులు మహిళలు గ్రామ కాంగ్రెస్ పార్టీ కృష్ణార్జునరావ్,రాము, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అశోక్, రత్న కిషోర్ పాల్గొనడం జరిగింది.

## బ్యాట్ గుర్తుకు ఓట్లేసి దిరిశాల పద్మాన్ని గెలిపించండి



**తల్లాడ,మహా:** తల్లాడ మండలం కలకోడిమ గ్రామంలో వివిధ పార్టీల నుంచి దిరిశాల నరసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అధ్యక్షతన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. వారిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారకంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలన్నీ అమలు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచిన పథకాలన్నీ కలకోడిమా గ్రామానికి అందాయని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి సంక్షేమంగా పనిచేస్తుందని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా నడుస్తుందని ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో కల కోడిమ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి దిరిశాల పద్మ బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి మీ గ్రామ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దిరిశాల నరసరావు , జక్కంపూడి కిషోర్, ఆ దూరి దాసురావు, అర్జున్ రావు కలకోడిమా ఇంద్రమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.





## నాగేశ్వర రావు (చిన్నబ్బాయి)ను అత్యధిక మెజారిటీ తో గెలిపించండి



**తల్లాడ, మహా:** 2 వ వార్డు లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న టీడీపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు ఓట్లు అప్పుడు మాత్రమే కనబడే నాయకుల మాయ మాటలు నమ్మి మోస పోకండి తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ టీడీపీ బలపరుస్తున్న సర్పంచ్ గా పోటీ చేస్తున్న బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి పెరిక. నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) గుర్తు బ్యాట్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని మరి అదే విధంగా తల్లాడ గ్రామ పంచాయితీ 2 వ వార్డు మెంబర్ గా పోటీ చేస్తున్న పెరిక. శ్రీలేఖ గ్యాస్ పొయ్యి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని తల్లాడ 2 వ వార్డు లో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం చేస్తున్న టీడీపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ధూపాటి భద్రరాజు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పని చేసే నాయకత్వం కి మద్దతు తెలిపి ఓటు వేయండి. నిత్యం తల్లాడ లో అందుబాటులో ఉండి ఏ సమస్య ఉన్న మీ వెంట ఉండి లోకల్ లో పనిచేసే వాళ్ళకి సహకరించండి. ఎన్నికలు వచ్చినప్పుడు మీ ముందుకు వచ్చి ఆ తరువాత కంటికి కూడ కనబడకుండా ఉండే వారిని గెలిపించి మోస పోబకండి అని తల్లాడ లో ఇంటి ఇంటికి తిరుగుతూ గుర్తులు వివరిస్తూ ప్రచారం చేసిన టీడీపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టీడీపీ నాయకులు తుమ్మలపల్లి.రామారావు, పెరిక. కిట్టు, బొడ్డు. శ్రీను, గంజాయి. శివ పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి ఊరిని అభివృద్ధి చేస్తా



**తల్లాడ మహా :** తల్లాడ, మండలం గొల్లగూడెం గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థి అయిన కోదూరు ఉమాదేవి పోటీ చేస్తున్న ఉన్నారు. గొల్లగూడెం ప్రజలందరూ మీ యొక్క ప్రేమ ఆప్యాయత నామీద ఉంచి నన్ను అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని ప్రార్థన గొల్లగూడెం గ్రామానికి సేవ చేసుకునే భాగ్యం నాకు కల్పించిన అందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను 17 తారీకు జరగబోయే ఎన్నికల్లో మీ యొక్క అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకి వేసి నన్ను గెలిపించాలని విన్నవించుకుంటున్నాను.

## స్వతంత్ర అభ్యర్థి దిరిశాల ప్రమీల ప్రచారం..



**తల్లాడ, మహా:** కల కుడిమగ్రామపంచాయతీ సర్పంచ్ దిరిశాల ప్రమీల శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ తన ఎన్నికల గుర్తు ఫుట్ బాల్ కు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రచార రథం కూడా గ్రామంలోతిరుగుతూ హోరెత్తిస్తున్నారు. ఈ సందర్భంగా దిరిశాల దాసు రావు మాట్లాడుతూ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని వాటిని గుర్తించి ఫుట్ బాల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల నుండి తనకు అపూర్వ స్పందన వస్తుందని అన్నారు.

# సేవే ధ్యేయంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందుల బాలచందర్ పరుగులు



**ముదిగొండ, మహా:** వెంకటాపురం గ్రామంలో సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందుల బాలచందర్ ప్రజల మధ్య మంచి పేరు సంపాదించుకున్నారు. ఆపదలో ఉన్నవారికి తక్షణంగా సహాయం అందించడం ఆయనకు అలవాటుగా మారింది. గ్రామంలో ఎవరి దగ్గర ఆయన పేరెత్తినా "మంచి మనసున్న వాడు చేయూత కోసం ఎప్పుడైనా ముందుంటాడు" అన్న స్పందనే వినిపిస్తుంది.

### తరతరాలుగా సాగుతున్న సేవా పరంపర

బాలచందర్ కుటుంబంలో ప్రజా సేవ అనేది ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న పంథా. గతంలో ఆయన తండ్రి, తాతయ్యలు గ్రామంలోని పేద కుటుంబాల కోసం రెండు ఎకరాల భూమిని దానం చేసిన విషయం ఇప్పటికీ గ్రామ పెద్దలు గుర్తుచేసుకుంటారు. అదే ధోరణిని కొనసాగిస్తూ గ్రామంలో ఇళ్లులేని నిరుపేదలకు రూ. 2 కోట్ల విలువైన భూమిని 100 గజాల చొప్పున ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు బాలచందర్ ప్రకటించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

### నిత్యసేవలో ముందుండే బాలచందర్

ప్రతి ఏడాది పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, బల్లలు అందించడం, మృతుల కుటుంబాలకు నగదు, బియ్యం సహాయం అందించడం, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితుల్లో వెంటనే స్పందించడ,ఇలా గ్రామంలో అవసరం వచ్చిన ప్రతిసారీ బాలచందర్ ముందుగా నిలుస్తారని గ్రామస్థులు అంటున్నారు. గ్రామ పెద్దలు కూడా "మన గ్రామంలో ఎవరైనా ఇబ్బంది పడితే మొట్టమొదట గుర్తుకు వచ్చే వ్యక్తి బాలచందర్" అని పేర్కొన్నారు.

### ప్రజలే నా బలం బాలచందర్

"నాకు ఉన్నదంతా ప్రజల కోసమే. నలుగురికి పనికొస్తే అదే నాకు సంతృప్తి. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను" అని కందుల బాలచందర్ తెలిపారు.

### ప్రజల్లో మంచి స్పందన

తన సేవలు, దాతృత్వం, అందరికీ అందుబాటులో ఉండే స్వభావం కారణంగా ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఎన్నికల సందర్భంలో ఆయన పట్ల సమాజంలోని వివిధ వర్గాల్లో సానుకూలత పెరుగుతోంది. గ్రామ పెద్దలు కూడా "మన గ్రామానికి నిజంగా అండగా నిలిచే

## అభివృద్ధిని చూసి ఓటేయ్యండి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**తల్లాడ, మహా :**




రమనజవరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వరపర్ల అనిల్ కుమార్ కత్తెర గుర్తుకి ఓటు వేయాలని ఇంటి ఇంటికి వెళ్ళి విసృతంగా ప్రచారం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. కావున ఈనెల 17వ తారీకు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నా గుర్తు కత్తెర గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని



## పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**ముదిగొండ మహా:** పంచాయతీ ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు మల్లు నందిని అన్నారు. మండలంలోని గోకినేపల్లి,యడవల్లి,చిరుమర్రి తదితర గ్రామాల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈసందర్భంగా జరిగిన పంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందించిందన్నారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండబాల కోటేశ్వరరావు,మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో విడత ఎన్నికల్లో మన ప్రభంజనం చాటాలి



**ముదిగొండ, మహా:** స్థానిక సంస్థల రెండో దశ ఎన్నికలు ఈనెల 14న జరగనున్న నేపథ్యంలో ఈఎన్నికల్లోను మన పార్టీ ప్రభంజనం చాటాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్,జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు పిలుపు ఇచ్చారు. మండలంలో న్యూలక్ష్మీపురం,పండ్రేగుపల్లి, చిరుమర్రి గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు.రెండో విడతలోను,సర్పంచ్ అభ్యర్థులు,నాయకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.మండలంలోని కాంగ్రెస్ పార్టీకి మొదటి విడత ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాలేదని వారు ఆరోపించారు.అందుకు కారణం ఎన్నికల ముందు వాగ్దానాలు అమలు చేయకపోవడమేనన్నారు.బీఆర్ఎస్,సిపిఎం తదితర పార్టీలను కలుపుకొని కాంగ్రెస్ అభ్యర్థులపై విజయం సాధించిన సర్పంచ్ వార్డు సభ్యులను,ఈసందర్భంగా అభినందించారు. చిరుమర్రిలో సిపిఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థి సామినేని రాంబాబు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మద్దతు ఇవ్వాలన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించటానికి 10 ఏండ్లు అధికారంలో ఉండటానికి,ఈగులాబి కండువే కారణమన్నారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్,బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు బంక మల్లయ్య,పాము సిల్వరాజు,కిరణ్,పాపారావు, అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పెద్దల సమక్షంలో రెడ్డిపాలెం నూతన సర్పంచ్‌ని సత్కరించిన మాజీ జడ్పీటీసీ



**బూర్గంపహాడ్ ,మహా:** మండల పరిధి1 రెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో బీ ఆర్ ఎస్ పార్టీ తరుపున పోటీ చేసిన సర్పంచ్ 14 వార్డ్ లకి 14 వార్డ్ మెంబర్లని అధిక మెజారిటీతో గెలిపించి బీ ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటిన, ఈ శుభ సందర్బంగా రెడ్డి పాలెం నూతన సర్పంచ్ బానోత్ సరోజ 14 మంది వార్డు మెంబర్లని మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్డిపాలెం గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ వేడుకలలో స్వీట్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, మాజీ ప్రజ ప్రతినిధులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,అనుబంధం సంఘ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాయం ఆశీస్సులు అందుకున్న బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు

**బూర్గంపహాడ్ మహా:** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులతో కూడిన కాంగ్రెస్ యంత్రాంగం నేడు మణుగూరు వేదికగా గౌరవ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్న నూతన ప్రజాప్రతినిధులు. ఈ సందర్బంగా వారు సభ్యులందరినీ ఘనంగా సత్కరించి, ప్రత్యేక శుభాభినందనలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌ!! శ్రీ పాయం వెంకటేశ్వర్లు



# మణుగూరులో ఇసుక రవాణాకు బ్రేక్

### హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు





**మణుగూరు, మహా:** మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామం మీదుగా అటవీ భూముల్లోని చెట్లను నరికి సాగిస్తున్న ఇసుక రవాణాకు శుక్రవారం బ్రేక్ పడింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మణుగూరు రాజుపేట గ్రామం మీదుగా అనుమతులు లేకుండా బొగ్గు, ఇసుక రవాణా చేస్తూ రాజుపేట గ్రామాన్ని దుమ్ముధూళితో నింపుతూ...ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తూ ప్రమాదాలతో భయాందోళనకు గురి చేస్తున్నారు. పై విషయాలపై సింగరేణి, ఇసుక నిర్వాహకులకు గ్రామస్తులు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. దీంతో అక్కడ జరుగుతున్న అనారోగ్యానికి, ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న గ్రామస్తులు ఆవేదన తీరుపై హైకోర్టు లాయర్ చప్పిడి రామకృష్ణ వేసిన రిట్ ఫిటీషన్ దాఖలు చేశారు. ఈ మేరకు హైకోర్టు రాజుపేట గ్రామం విషయాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్యాయాలపై వివరణ ఇవ్వాల్సిందిగా సింగరేణి యాజమాన్యాన్ని, జిల్లా కలెక్టర్, రెవెన్యూ , మున్సిపల్ వారిని కోరింది. దీంతో గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో గ్రామం మీదుగా ఇసుక రవాణాకు నిలిపివేసి. అక్కడ తిరిగే లారీలు నిలిపివేసినట్లు కోర్టుకు సమాధానమిచ్చి లారీలను నిలిపివేశారు. అనంతరం రాజుపేట పై భాగంలోని అటవీ భూమిని అటవీ భూమిలోని చెట్లను అనుమతులు లేకుండా ఏండ్ల నాటి చెట్లు విచక్షణగా నరికి రాత్రిపగలూ అనే తేడా లేకుండా వన్యప్రాణులకు ఆవాసం లేకుండా చేశారు. ఆటవీ అధికారులు పరోక్షంగా ఇసుక వ్యాపారులకు సహకారం అందిస్తూ అడవిని నాశనం చేస్తుండటంతో తిరిగి ఆ అంశంపై హై కోర్టును రామకృష్ణ ఆశ్రయించారు. ఈ విషయంపై కోర్టు ఆటవీ అధికారులను ప్రశ్నిస్తూ.... వెంటనే పూర్తి స్థాయి ఆటవీ శాఖ నుంచి అధికారిక నివేదిక



అందించాలని ఆదేశించింది. దీంతో అటవీ భూముల్లో తిరుగుతున్న అనధికారిక ఇసుక రవాణాకు శుక్రవారం బ్రేక్ పడినట్లయింది. ఈ నేపథ్యంలో ప్రకృతి ప్రేమికులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ బెదిరింపులను ఎదిరించి.. ప్రజా తీర్పుతో గెలిచారు






**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో ఇటీవల జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులకు గురువారం ఖమ్మంలోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎన్ని రకాల బెదిరింపులు, ఒత్తిళ్లు ఎదురైనప్పటికీ, వాటిని లెక్కచేయకుండా పార్టీ పక్షాన నిలిచి పోరాడి గెలిచిన 11 మంది సర్పంచ్‌లను, ఉప సర్పంచ్‌లను మరియు వార్డు సభ్యులను పార్టీ ముఖ్య నేతలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరు నాయక్, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ప్రజలు తిరస్కరించారని, అందుకే బీఆర్ఎస్ అభ్యర్థులకు పట్టం కట్టారని నాయకులు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికై సన్మానం అందుకున్న వారిలో కోటపాడు సర్పంచ్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, మంచుకొండ సర్పంచ్ తేజవత్ శంకర్, వేపకుంట్ల సర్పంచ్ పొట్లపల్లి రమాదేవి, శివాయిగూడెం సర్పంచ్ బానోతు సునీత, జీకే బంజర సర్పంచ్ మాలోతు జ్యోతి, రాంఖ్యతండా సర్పంచ్ గుగులోతు మూర్తి, బద్యతండా సర్పంచ్ నునావత్ పెంట్యా, లచ్చిరాం తండా సర్పంచ్ మాలోతు సుశీల, ఎన్వీ బంజర సర్పంచ్ జర్పుల సౌందర్య, మూలగూడెం సర్పంచ్ జర్పుల రవీందర్, కేవీ బంజర సర్పంచ్ భూక్యా సరిత ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు హరిప్రసాద్, మెంటం రామారావు, చెరుకూరి ప్రదీప్, ముఖ్య నాయకులు మందడపు నరసింహారావు, పొట్లపల్లి రాజా, తాత వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ నాయక్, ముతయ్యా, వెంకట్, రామకృష్ణ, దేవా, తారచంద్, శ్రీను, రాంబాబు, సునీల్, శంకర్ తదితరులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బీఆర్ఎస్, సీపీఎం కూటమి అభ్యర్థులకు ఘనవిజయం అందించిన

# ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు

- భవిష్యత్తు ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ దే గెలుపు
- ప్రజా వ్యతిరేకతకు నిదర్శనంగా పంచాయతీల ఫలితాలు
- ఏజెన్సీ ప్రాంతాలకు అన్ని విధాల అండగా నిలిచింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే
- ప్రజలు కేసీఆర్ గుండెల్లో పెట్టుకున్నారు
- బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కాయం శేఖర్



పినపాక, మహా: మండల పరిధిలో ఈనెల 11న జరిగిన పంచాయతీ ఎన్నికలలో బీ ఆర్ ఏస్ ,సీపీఎం అలయెన్స్ తో 7పంచాయతీ లు కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఇది ఏజెన్సీలో ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు.భవిష్యత్తు ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ దే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేకతకు నిదర్శనంగా పంచాయతీల ఫలితాలు నిలిచాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాలకు అన్ని విధాల నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే అండగా నిలిచింది అని ప్రజలు కేసీఆర్ ని గుండెల్లో పెట్టుకున్నారని ఋజువు అయిందన్నారు. ఏజెన్సీలో బీఆర్ఎస్,సీపీఎం అలయన్స్ పార్టీ సర్పంచ్, వార్డ్ సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించింది ఓటర్ మహాశయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు.